జయహో సేవాలాల్ మహరాజ్

మహబూబాబాద్ రూరల్: జయహో సేవాలాల్ మహరాజ్ అంటూ సేవాలాల్ సేన, శనిగపురం అలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శనిగపురం సేవాలాల్ గుడి వద్ద ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై సేవాలాల్ మహరాజ్ సన్నిధిలో పూజలు చేశారు. సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో నెహ్రూ, మురళీనాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సేవాలాల్ జయంతిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమ్లాతండాలో డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్య మురళీనాయక్ భక్తిశ్రద్ధలతో భోగ్ బండారో పూజలు చేశారు.

కురవి: మండలంలోని నేరడ శివారు బాల్య తండాలో బుధవారం సేవాలాల్ సేన డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షుడు భూక్య నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ పద్మావతిర వినాయక్, భూక్యరాంజీ, పాల్గొన్నారు. అలాగే తాట్యతండా జీపీలో సామాజిక కార్యకర్త బోడ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో భోగ్‌బండారో నిర్వహించారు.

గార్ల: జారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని జెడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సేవాలాల్ జయంతి వేడుకల సభలో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీపీ శివాజీచౌహాన్, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, బుజ్జి, సక్రు, లావణ్య, ఎంపీటీసీ రమేష్, తదితరులు పాల్గొన్నారు. బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు బాదావత్ ప్రసాద్ ఆధ్వర్యంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.

బయ్యారం: బంజారాల ఆరాధ్యులు సేవాలాల్ జయంతి వేడుకలను బుధవారం బయ్యారంలో లంబాడి ఐక్య వేదిక, సేవాలాల్‌సేన ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్ పర్సన్ బిందు అతిథులుగా హాజరయ్యారు.

నెల్లికుదురు: సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారింగా నిర్వహించినట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి తెలిపారు. బుధవారం సేవాలాల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖాద్రి, తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంపీఓ పార్థసారథి, ఏపీఓ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలో సంత్‌సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా, భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలల వేసి, పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, ప్రిన్సిపాల్ శైలజారాణి, పీసీసీ సభ్యులు గుగులోతు దస్రూనాయక్, ఉపసర్పంచ్ బానోతు వెంకన్న పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: పూజలు చేస్తున్న భరత్‌చందర్‌రెడ్డి, మురళీనాయక్



మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్, తదితరులు



కేసముద్రం: గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో..



గార్ల: పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు



నెల్లికుదురు: వేడుకలను నిర్వహిస్తున్న ఎంపీపీ, అధికారులు



కురవి: బాల్యతండాలో..

మార్కెట్ డైరెక్టర్ పోస్టు ఇవ్వాలి

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో కార్మికవర్గం నుంచి ఒకరికి డైరెక్టర్ పోస్టు ఇవ్వాలని ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కిషన్, వీరస్వామి, వీరు, చిన్నా, వెంకన్న పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ టౌన్ పోలీసుల సహకారంతో ఓ యువకుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే జిల్లా కేంద్రానికి చెందిన దడిగల సురేష్ అనే యువకుడు ఈనెల 5వ తేదీ బొడ్రాయి పండుగ రోజున తన సెల్‌ఫోన్ పోయింది. తుప్పతూరి రాజు, అశోక్ అనే యువకులకు దొరికింది. వెంటనే వారు మహబూబాబాద్ టౌన్ సీఐ సతీష్ సమక్షంలో పోగొట్టుకున్న వ్యక్తికి అప్పగించారు. సీఐ వారిని అభినందించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మహబూబాబాద్ అర్బన్: ట్రెజరీ పెండింగ్ బిల్లులను ఈ ఆర్థిక సంవత్సరంలో టోకెన్ నంబర్ పడి ఈ కుబేర్ పూర్తయిన బిల్లులన్నీ ఈ ఏడాదిలోనే చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లిచింతల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సైదులు పాషా, రమేష్, మండల బాధ్యులు మీరా, రమేష్, వెంకట్రామ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: తెలంగాణ హెల్త్ ఎడ్యుకేటర్స్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని బుధవారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.హరీశ్‌రాజ్ ఆవిష్కరించారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం కోసం అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీష, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, కేవీ రాజు, రవికుమార్, రుక్మొద్దీన్ పాల్గొన్నారు.

షర్మిల పాదయాత్రలో రాములునాయక్



మహబూబాబాద్ రూరల్: వైఎస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్ర పాలకుర్తి నియోజకవర్గంలో బుధవారం జరుగగా వైఎస్ఆర్ టీపీ మానుకోట నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ రాములునాయక్ పాల్గొన్నారు.

అభినందనీయం

గూడూరు: మండల కేంద్రంలో బుధవారం జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖాసిం జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ యూత్ కార్యకర్తలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ నాయక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడికి శుభాకాంక్షలు చెప్పి శిబిరాన్ని ప్రారంభించారు. సమాజ సేవకు పాటుపడడం అభినందనీయం అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, శివ, నవీన్, కతార్‌సింగ్, మురళీధర్‌రెడ్డి, సురేష్, విజయ్ పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం



మహబూబాబాద్ రూరల్: మండలంలోని ముడుపుగల్ ఎంపీపీఎస్‌లో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. హెచ్ఎం వీరారెడ్డి, ఉపాధ్యాయులు యాకయ్య, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన



కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనలో భాగంగా బుధవారం సామూహిక కుంకుమార్చన పూజలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సంజీవరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

నెహ్రూసెంటర్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని విద్యుత్‌శాఖ ఎస్ఈ జె.నరేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో విద్యుత్‌శాఖ అధికారుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. విద్యుత్ వినియోగంలో ఏదైన సమస్యలుంటే వినియోగదారులు తమ దృష్టికి తీసుకు రావాలని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. సమావేశంలో విద్యుత్‌శాఖ డీఈలు విజయ్, మధుసూదన్, డీఈ టెక్నికల్ సునీతాదేవి, జిల్లా అధికారులు, ఏడీలు, ఏఓలు, ఏఈలు పాల్గొన్నారు.

కుటుంబ పోషణలో సగభాగం కావాలి

గూడూరు: నేటి ఆధునిక యుగంలో మహిళలు కుటుంబ పోషణలో సగభాగం కావాలని డీఏఓ ఛత్రునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ట్రైబల్ సబ్ ప్లాన్ కింద గూడూరు, కొత్తగూడ మండలాలకు చెందిన 30 మంది మహిళా రైతులకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ పై ఏర్పాటు చేసిన నైపుణ్యతా శిక్షణ కేంద్రం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో కేవీకే మల్యాల శాస్త్రవేత్తలు మాలతి, రాంబాబు, ఏఓ అల్లె రాకేష్, యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్, పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన

రబీ సీజన్‌లో సాగైన వరి పంటలను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి పరిశీలించారు. ఈసందర్భంగా వరి పంటలను ఆశించిన పలు రకాల పురుగుల నివారణపై రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అల్లె రాకేష్, ఏఈఓ అలేఖ్య, రైతులు పాల్గొన్నారు.



గూడూరు: మాట్లాడుతున్న డీఏఓ ఛత్రునాయక్

నేడు జర్నలిస్టులకు కంటి పరీక్షలు

నెహ్రూసెంటర్: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కలెక్టర్‌ఆదేశాల మేరకు జర్నలిస్టు కుటుంబాలకు నేడు ప్రత్యేక కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ హరీశ్‌రాజ్ బుధవారం తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

చెక్కు అందజేత

చిన్నగూడూరు: మండలంలోని జయపురం గ్రామానికి చెందిన సంజీవ్ ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా పార్టీ సభ్యత్వ సమయంలో చేసిన ఇన్సూరెన్స్ ద్వారా మంజూరు అయిన రూ.2లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు బుధవారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ అందజేశాడు.

జయవిజయుల విగ్రహాల ప్రతిష్ఠ

గార్ల: గార్ల మండలం మర్రిగూడెం వేట వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం దేవాలయం ప్రాకార మండప ముఖద్వారం ద్వార పాలకులు జయవిజయుల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఎన్నారై దంపతులు డాక్టర్ పులి గోపాల్‌రెడ్డి ప్రమీలారెడ్డితో కలిసి ప్రారంభించారు. మండపంలో వేంకటేశ్వరస్వామి శాంతి కల్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్యా బుజ్జి, అజ్మీర బన్సీలాల్, ఎంపీపీ శివాజీచౌహాన్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, భక్తులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎన్నారై దంపతులు

బాధ్యతల స్వీకరణ

చిన్నగూడూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా అసిస్టెంట్ కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రెండు వారాల పాటు ఎంపీడీఓగా విధులు నిర్వర్తించనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యాంసుందర్ ఉన్నారు.

సోలార్ యూనిట్‌లపై అవగాహన

కురవి: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘం సభ్యులకు సోలార్ యూనిట్‌ల ఏర్పాటు కోసం బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా స్త్రీనిధి ఆర్ఎం మధుసూదన్ మాట్లాడుతూ.. 2కేవీ యూనిట్ ఏర్పాటుకు రూ.1,42,200 ఉంటుందని, అందులో సబ్సిడీ రూ.39,200 వస్తుందన్నారు. సభ్యురాలు వాటాధనం రూ.3వేలు కడితే, స్త్రీనిధి నుంచి రూ.లక్ష రుణం మంజూరు చేస్తారని, దీనికిగాను నెలకు రూ.2,243లు చెల్లించాలన్నారు. అదే విధంగా 3కేవీ యూనిట్‌కు రూ.1,92,360లు ఉంటుందని, అందులో రూ.57,360ల సబ్సిడీ ఉంటుందన్నారు. సభ్యురాలు రూ.10వేల వాటాధనం చెల్లించాలని, రూ.1.25లక్షలు స్త్రీనిధి నుంచి రుణం వస్తుందని ఇందుకుగాను నెలకు రూ.2,803 వాయిదా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం చంద్రశేకర్, ఏపీఎం కిరణ్‌కుమార్, సీసీలు, సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజాస్వామ్య నియంత్రణకు విరుద్ధంగా పాలన సాగిస్తుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టె సుధాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని హనుమంతునిగడ్డలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె సందీప్ అధ్యక్షతన నిర్వహించాన ప్రజాగోస-బీజేపీ భరోసా కార్నర్ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్‌రావు, ఉపధ్యక్షుడు సురేందర్, కోశాధికారి శ్యామ్‌సుందర్ శర్మ, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, ఉపఅధ్యక్షులు మల్లం యశ్వంత్, అసెంబ్లీ కన్వీనర్ మోసంగి మురళి, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు, నాయకులు సందీప్, నరేష్, సురేష్, శివ, బొచ్చు సురేష్‌యాదవ్, పూసాల శ్రీమాన్, అలిసిరి రవిబాబు, గుండా సురేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

పెద్దవంగర/తొర్రూరు రూరల్: రైతులకు, నిరుద్యోగుల సంక్షేమానికి హామీలిచ్చి విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదాని సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములుగౌడ్ అన్నారు. బుధవారం మండలం కేంద్రలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుధాకర్, ఎంపీటీసీ సాయిని ఝాన్సీ రవి, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న కట్ట సుధాకర్ రెడ్డి

సంక్షిప్త సమాచారం

బండా ప్రకాశ్‌ను కలిసిన నాయకులు

డోర్నకల్: శాసన మండలి డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన బండా ప్రకాష్‌ను బుధవారం తెలంగాణ ముదిరాజ్ మండల మహాసభ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షుడు మారబోయిన రాంభద్రం, మండల అధ్యక్షుడు నీలం కృష్ణ, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శులు రామ్మూర్తి, వీరన్న ఉన్నారు.

నివాళి

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మంగిలాల్ తండ్రి మాలోత్ బాల్యానాయక్ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్య మురళీనాయక్ నివాళులర్పించారు.

భాషా పండిట్‌ల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు రూరల్: ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా భాషా పండితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి మండలంలోని కంఠాయాపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తరాలను బుధవారం రాశారు.

జవానులకు నివాళి

తొర్రూరు రూరల్: పుల్వామా దాడిలో అమరులైన జవానులకు నివాళి అర్పిస్తూ మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన యువత బుధవారం కొవ్వొత్తులతో ర్యాలీని అంబేడ్కర్ సెంటర్ వరకు నిర్వహించి నివాళులర్పించారు.

నేడు రైతులకు అవగాహన సదస్సు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలం నేరడ గ్రామంలో మిర్చి, వరి రైతులకు డ్రోన్ సహాయంతో మందుల పిచికారీపై అవగాహన సదస్సు నేడు నిర్వహిస్తున్నామని ఉద్యానశాఖ అధికారిణి కె.అనితాశ్రీ బుధవారం తెలిపారు. రైతులందరూ సదస్సుకు హాజరుకావాలని ఆమె కోరారు.

సన్మానం

నెల్లికుదురు: ఏషియన్ స్థాయిలో నిర్వహించిన షూటింగ్ బాల్ పోటీల్లో విజేతగా నిలిచిన మండల కేంద్రానికి చెందిన జాహ్నవిని జిల్లా ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. నాయకులు జెన్నారెడ్డి, వెంకటేశ్వర్లు, గుట్టయ్య, పూర్ణచందర్, మానేందర్ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న యువకులు



నెల్లికుదురు: మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో ఇటీవలే పిడుగు ఉపేందర్ మృతి చెందాడు. బుధవారం గ్రామానికి చెందిన కొంతమంది యువకులు రూ.33,600 సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో జమ చేసిన బాండ్‌ను బాధిత కుటుంబానికి అందించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో యువకులు శ్రీనివాస్, సుధాకర్, అశోక్, షబ్బీర్, రాజు, సర్దార్, ఈశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

న్యూట్రిషన్ ఫుడ్ అందజేత

మరిపెడ: న్యూట్రీస్ ఫుడ్ గర్భిణులు తీసుకోవడం వల్ల బిడ్డలు ఆరోగ్యంగా పుడతారని డిప్యూటీ సీఈఓ నర్మద అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో బాలవికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం గర్భిణులకు న్యూట్రీషన్ ఫుడ్ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ, జెడ్పీటీసీ శారద, సీడీపీఓ శిరీషా, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

కేసముద్రం: గర్భిణులు అంగన్‌వాడీ సెంటర్‌లలో అందించే పోషకాహారం ఆరోగ్యలక్ష్మీ భోజనం, పాలు, గుడ్లు, పండ్లను తప్పనిసరిగా తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దుర్గా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీసెంటర్‌లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గర్భిణులకు జీఎంఎస్ ప్రోడక్ట్ ఫౌడర్ డబ్బాలను, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ మంజులారెడ్డి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వసంత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

పెద్దవంగర: ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నేటి నుంచి అల్పాహారం అందిస్తున్నట్లు నోడల్ హెచ్ఎం అల్లందాసు భిక్షపతి తెలిపారు. బుధవారం మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం పదో తరగతి విద్యార్థుల కోసం పంపిణీ చేసిన స్నాక్స్‌ను ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందజేశారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ చిన్నగూడూరు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రెహమాన్ బుధవారం ఉదయం విద్యార్థులకు అల్పాహారం పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఆదాం, ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎంపీఓ యాకయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

హాస్టల్ ఏర్పాటు చేయాలి

గార్ల: గార్లలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు బుధవారం వినతిపత్రం అందజేశాడు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

డోర్నకల్: తాగునీటి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డోర్నకల్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి కోరారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో తరచూ తాగునీటి సరఫరా నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

పాఠశాల సమీపంలోకి వ్యాపించిన మంటలు



కొత్తగూడ: పొలాల్లో అంటుకున్న కార్చిచ్చు పాఠశాల సమీపం వరకు వ్యాపించిన సంఘటన మండలంలోని ముస్మిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చదువుకుంటున్న సమయంలో పొలాల్లో అంటుకున్న మంటలు పాఠశాల సమీపం వరకు వ్యాపించాయి. గమనించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు చెట్ల కొమ్మలతో మంటలు ఆర్పారు. మరింత వ్యాపించకుండా డోజర్ ట్రాక్టర్ సహాయంతో గడ్డిని దూరంగా నెట్టారు.

రాజ్యాంగంతోనే రక్షణ

నెహ్రూసెంటర్: రాజ్యాంగం ద్వారానే రక్షణ, హక్కులు కల్పించబడుతాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్, మహేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

ఒకరిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని వికలాంగుల కాలనీలో ఘర్షణ జరుగగా బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాపయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని టౌన్ సీఐ వై.సతీష్ బుధవారం తెలిపారు.

వివాహిత అదృశ్యం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని బుక్క బజార్ టైలర్ స్ట్రీట్ ప్రాంతానికి చెందిన ఓ వివాహిత అదృశ్యం కాగా ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని టౌన్ సీఐ వై.సతీష్ బుధవారం తెలిపారు.

రైతు పైకి దూసుకెళ్లిన కారు

కురవి: పశువులతో ఇంటికి వెళ్తున్న రైతు పైనుంచి కారు దూసుకెళ్లిన సంఘటన సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామశివారు గుజిలీతండాలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన జాటోత్ దేవేందర్ తన పశువులను ఉదయం మేతకు తీసుకెళ్లి సాయంత్రం జాతీయ రహదారి పక్క నుంచి ఇంటికి తీసుకొస్తున్నాడు. ఈ క్రమంలో మరిపెడ నుంచి మహబూబాబాద్‌కు వెళ్తున్న కారు వేగంగా వచ్చి దేవేందర్ పై నుంచి దూసుకెళ్లడంతో కారు కింది భాగంలో దేవేందర్ ఇరుక్కుపోగా కొంత దూరం పాటు ఈడ్చుకొని వెళ్లింది. చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి ఖమ్మం తరలించారు.

రెండు స్కూల్ బస్సులు ఢీ.. తప్పిన ప్రమాదం



చిన్నగూడూరు: మహబూబాబాద్ జిల్లాలోని ప్రైవేట్ సంస్థకు చెందిన పాఠశాల బస్సు ఎదురుగా వస్తున్న మరో స్కూల్ బస్సును ఢీకొట్టిన సంఘటన మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేట్ విద్యాసంస్థకు చెందిన పాఠశాల బస్సు మండల కేంద్రంలో విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తుండగా, మహబూబాబాద్‌లోని మరో ప్రైవేట్ విద్యాసంస్థకు చెందిన బస్సు మండల కేంద్రానికి వస్తుండగా బ్రేక్‌లు ఫెయిల్ కావడంతో ఎదురుగా ఆగి ఉన్న బస్సును ఢీకొంది. తృటిలో ప్రమాదం తప్పడంతో విద్యార్థుల తల్లితండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోబోల్తా.. నలుగురికి గాయాలు

కురవి: ప్రమాదవశాత్తు ఆటో బోల్తా కొట్టి, నలుగురికి గాయాలైన సంఘటన బుధవారం మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల పాఠశాల సమీపంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని శ్రీవీరభద్రస్వామి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కందిపాటి రజినీ, వెంపటి సృజన, ఆర్.పూజితలు కురవిలోని ఏకలవ్య పాఠశాలలో పరీక్షలు రాసి ఆటో వస్తుండగా మలుపు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో ముగ్గురు విద్యార్థినీలతో పాటు ఆటోడ్రైవర్‌కు గాయాలయ్యాయి. వారిని కురవిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు.

గ్రామీణ వైద్యుడి మృతి

మరిపెడ: మరిపెడకు చెందిన గ్రామీణ వైద్యుడు రామాచారి గుండెపోటుతో మృతిచెందాడు. మరిపెడలో రెండు దశాబ్దాలకు పైగా ప్రజలకు వైద్యం అందించిన వైద్యుడు బుధవారం తెల్లవారుజామున తన ఇంట్లో గుండెపోటుతో బాత్‌రూంలో పడిపోగా చికిత్స నిమిత్తం ఖమ్మం జిల్లా కేంద్రానికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు, ఇద్దరు కుమారులున్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడ: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ అంబరీష్ సూచించారు. మండలంలోని పొగుళ్లపల్లిలో జరుగుతున్న కంటి వెలుగు క్యాంపును ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి శివప్రసాద్, సూపర్‌వైజర్ ఆంజనేయులు, ఆప్తమాలజిస్ట్ శ్యామ్, ఏఎన్ఎం ప్రియాంక పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలం దాట్ల గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు వైద్య శిబిరాన్ని బుధవారం ఎంపీడీఓ విజయలక్ష్మి పరిశీలించారు. వైద్యాధికారి స్పందన, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ